మత్తు మందు ఇచ్చి..తాళ్లతో కట్టేసి!

- జూబ్లీహిల్స్‌లో వ్యాపారి ఇంట్లో భారీ దోపిడీ
- దోపిడీకి పాల్పడ్డ నేపాలి ముఠా
- కోటికిపైగా నగదు, నగలు చోరీ అయినట్లు అనుమానం
- జాయింట్ సిపి ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ఏడు బృందాలు

జూబ్లీహిల్స్‌లో దోపిడికి పాల్పడిన ఇళ్లు ఇదే.

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్‌లో ఒక వ్యాపారి ఇంట్లో నేపాలి ముఠా భారీ దోపిడికి పాల్పడ్డారు.. ఇంటి యజమానులు లేని సమయంలో ఇంట్లో ఉన్న పనిమనుషులకు మత్తు కలిపిన కూల్‌డ్రింక్‌లు ఇచ్చి తాళ్లతో కట్టేసి ఇళ్లంతా గుళ్ల చేశారు.. అనంతరం వారు అక్కడి నుంచి పరారయ్యారు.. వీరి కోసం వివిధ విభాగాలకు చెందిన ఏడు బృందాలు రంగంలోకి దిగాయి.. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్ ప్లాట్ నంబరు 62లో వ్యాపారి రవీంద్ర శర్మ తన కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. గురువారం రాత్రి 7.20 గంటల ప్రాంతంలో తన భార్య, కోడలు, మనువరాలు, సహాయకురాలితో కలిసి బంజారా హిల్స్‌లోని ఒక శుభకార్యానికి వెళ్లగా అతని కుమారుడు టెన్నిస్ ఆడటానికి వెళ్లాడు. ఆ సమయంలో ఇంట్లో వనిమనుషులు మినహా మరెవరూ లేరు. కాగా రాత్రి 9.20 గంటల ప్రాంతంలో శుభకార్యం నుంచి ఆయన కోడలు, సహాయకురాలితో కలిసి ఇంటికి తిరిగి వచ్చింది. అప్పటికే ఇంటి గేటు, తలుపులు తెరిచి ఉండటం, పనివాళ్లు కనిపించకపోవడాన్ని గమనించారు. ఇంట్లోకి వెళ్తున్న సమయంలో ఒక గుర్తుతెలియని వ్యక్తి సహాకురాలిని నెట్టేసి అక్కడి నుంచి పారిపోయాడు. అతనితోపాటు గత నెల 18న సహాయ వంటవాడిగా ఇంట్లో చేరిన నేపాల్‌కు చెందిన భూపేందర్‌షాహి, మరో గుర్తు తెలియని వ్యక్తి సంచితో పారిపోయినట్లు గుర్తించారు. వంటమనిషి రాకేష్ అపస్మారక స్థితిలో కనిపించగా, వాచ్‌మెన్ నాగేశ్వర్‌రావు తాళ్లతో కట్టేసి అపస్మారక స్థితిలో, అతని భార్య నీరజ సైతం అపస్మారక స్థితిలో కనిపించారు. పనివాళ్లకు మత్తుమందు ఇచ్చి ఆ తరువాత భూపేందర్ షాషి మరో ఇద్దరు, ముగ్గురు గుర్తుతెలియని సహచరులతో కలిసి ఫిర్యాదుదారుడి కుమారుడి గదిలో నగల పెట్టెను పగులగొట్టి వజ్రాల ఆభరణాలను దొంగిలించినట్లు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందడంతో జాయింట్ సీపీ శ్వేత ఆధ్వర్యంలో శాంతి భద్రత విభాగ పోలీసులు, టాస్క్‌ఫోర్స్, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, సీసీఎస్, ఐటీ తదితర విభాగాలకు చెందిన బృందాలు ఇక్కడికి చేరుకున్నారు. అదనపు డీసీపీ శ్రీకాంత్, ఏసీపీ వెంకటరెడ్డి, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, డిఐ సత్యనారాయణలతోపాటు జూబ్లీహిల్స్ జోన్‌లోని పలువురు అధికారులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. జాయింట్ సీపీ ఆదేశాల మేరకు ఏడు బృందాలను ఏర్పాటుచేశారు. ఇందులో కొన్ని బృందాలను నేపాల్, మరికొన్ని బృందాలను మహారాష్ట్ర వైపు పంపాయి.

జన్మదినం అని నమ్మించి..

దాదాపు 17 రోజుల కిందట నేపాల్‌కు చెందిన భూపూందర్‌షాహి సహాయవంటకుడిగా విధుల్లో చేరాడు. నగరంలో నేపాలి పనిమనుషులను సరఫరా చేసే మదన్ ద్వారా ఇతను పనిలో చేరాడు. దాదాపు నాలుగు అంతస్థుల్లో యజమానులే ఉండటంతోపాటు ఇంట్లో పని వారు ఉండటంతో వారందరితో భూపేందర్‌షాహి సఖ్యతగా మెలిగాడు. ఇంటి పని మనుషులకు దగ్గరై ఇంట్లో ఏఏ వస్తువులు, గదులు ఎక్కడో తెలుసుకున్నారు. ముందుగానే వేసుకున్న పథకం ప్రకారం.. యజమానులు వెళ్లగానే తన సన్నిహితులకు సమాచారాన్ని చేరవేశాడు. ముందస్తుగా సమాచారం ఉండటంతో సహచరులను సమీపంలో అందుబాటులో ఉండాలని సూచించినట్లు తెలుస్తుంది. గురువారం యజమానులు శుభకార్యానికి బయటకు వెళ్లడంతో తన జన్మదినం ఉందంటూ తోటి పనిమనుషులకు నమ్మించాడు. తన స్నేహితులు సైతం వస్తారని వారిని ముందుగానే నమ్మించాడు. అందులో భాగంగానే ముందుగానే సిద్ధం చేసుకున్న మత్తు మందు కలిపిన పల్చి ఆ రేంజ్‌తోపాటు మరో కూల్‌డ్రింక్‌ను ఇంట్లో ఉన్న ముగ్గురు పనిమనుషుల కోసం తన స్నేహితుల తో కలిసి తీసుకొచ్చిన భూపేందర్‌షాహి వారికి తాగించాడు. వారి కోసం తెచ్చుకున్న సాధారణ కూల్‌డ్రింక్‌ను వారి ముందు అందరూ కలిసి తాగారు. ఇంట్లోని ముగ్గురు పనిమనుషులు మత్తు లోకి దిగగానే అందులో ఇద్దరిని తాళ్లతో కట్టేసి రెండో అంతస్థులోని ఇంటి యజమాని కుమారు డి గదిలోకి వెళ్లి ఆభరణాల లాకర్‌ను పగులగొట్టారు. ఇంట్లో స్ట్రాడ్రైవర్, ఇనుపరాడ్‌ను సైతం పోలీసులు గుర్తించారు. కాగా దాదాపు కోటిరూపాయలకు పైగా విలువైన బంగారు వజ్రాభరణాలను, నగదును, వెండి సామాగ్రిని సంచిలో సర్దుకొని వెళ్లారు. సంచితో వెళ్లడాన్ని ఫిర్యాదు దారు కోడలు, సహాయకురాలు, స్పష్టంగా చూడటమే కాకుండా పోలీసులు సైతం ఇప్పటికే సీసీ టీవీ కెమెరాల ఆధారంగా గుర్తించారు. కాలనీలో సీసీటీవీ కెమెరాలు తక్కువగా ఉండటంతో పోలీసులు ఏర్పాటుచేసిన కెమెరాల ద్వారా నిందితుల జాడను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయితే చోరి అయిన సొత్తుపై పోలీసులకు స్పష్టమైన ఫిర్యాదు అందలేదు. కేవలం లాకర్‌ను పగులగొట్టి వజ్రాల ఆబరణాలను ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

హైదరాబాద్ వార్త



రేపు యూపిఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష

-జిల్లా వ్యాప్తంగా 15కేంద్రాలు..
-పరీక్ష రాయనున్న 6వేలమంది అభ్యర్థులు
-అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలి
-జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌వో వెంకటాచారి, యుపిఎస్సీ అధికారి విజయ్‌కుమార్ తదితరులు

హైదరాబాద్,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త: ఈనెల 8న యుపిఎస్సీ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి అధికారులను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో యూపీఎస్సీ ఇన్స్పెక్టింగ్ అధికారి విజయ్ కుమార్ కలిసి పరీక్షల నిర్వహణ ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ఉదయం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ పరీక్షకు 15 ఉప కేంద్రాలలో 6,000 మందికి పైగా అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు.అదే రోజున యూపీఎస్సీ కంబైన్డ్ జియోసైంటిస్ట్ ప్రిలిమినరీ పరీక్ష-2026ను 2 ఉప కేంద్రాలలో ఉదయం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.00 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు పరీక్షలు ఆబ్జెక్టివ్ విధానంలో, ఓఎంఆర్ ఆధారితంగా నిర్వహించబడతాయని, వికలాంగ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని తెలియజేశారు.పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని డి.ఆర్. ఓ సూచించారు. పరీక్షా కేంద్రాలలో మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు సూచించారు. కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అలాగే, నీటి సరఫరా కల్పించాలని వాటర్ బోర్డు అధికారులకు సూచించారు. అలాగే వైద్య శాఖ ఏఎన్ఎం సిబ్బందిని ఫస్ట్ ఎయిడ్ సౌకర్యాలు, అవసరమైన ఔషధాలు, ఫేస్ మాస్కులు, శానిటైజర్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో నియమించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలను కవర్ చేసే మార్గాల్లో తగిన బస్సు సేవలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అభ్యర్థుల గుర్తింపునకు ఫేస్ ఆథెంటికేషన్ వ్యవస్థ అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షప్రారంభానికి 30 నిమిషాల ముందు పరీక్షా కేంద్ర గేట్లు మూసివేయబడతాయని, అభ్యర్థులు కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు.

నగరంలో తొలి యాపిల్ రిటైల్ స్టోర్

-రాయదుర్గంలో నిర్మించే 'టీ-స్క్వేర్'లో ఏర్పాటుకు ప్లాన్..! -ప్రతిష్ఠాత్మక బ్రాండ్లను ఆకర్షించాలని సిఎం అదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త టెక్ దిగ్గజం, ఐఫోన్ల తయారీ సంస్థ యాపిల్..హైదరాబాద్‌లో తన తొలి రిటైల్ స్టోర్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అనేక అంతర్జాతీయ సంస్థలకు కేంద్రంగా ఉన్న నగరంలో యాపిల్ అడుగుపెట్టనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2027 ఆరంభంలో ఈ స్టోర్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్న యాపిల్, దీనికి సంబంధించిన ఉద్యోగ నియామక ప్రక్రియను కూడా ఇప్పటికే ప్రారంభించింది. ఈ పరిణామం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచనుంది. భారత్‌లో తమ కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తున్న యాపిల్, ఇప్పటికే ఢిల్లీ, ముంబై, బెంగళూరు, పుణే నగరాల్లో రిటైల్ స్టోర్లను ప్రారంభించింది. ఇప్పుడు హైదరాబాద్‌పై దృష్టి సారించింది. 2027 మార్చి నాటికి నగరంలో స్టోర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. దీనికోసం ఏడాది ముందుగానే నియామక ప్రక్రియను మొదలుపెట్టింది. ప్రస్తుతం స్టోర్ లీడర్, సీనియర్ మేనేజర్ వంటి కీలక పోస్టుల కోసం అభ్యర్థులను ఎంపిక చేస్తోంది. త్వరలోనే ఇతర ఉద్యోగాల భర్తీకి కూడా నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈ ప్రతిష్ఠాత్మక స్టోర్‌ను హైదరాబాద్ ఐటీ హబ్ అయిన రాయదుర్గంలో నిర్మించనున్న 'టీస్క్వేర్'లో ఏర్పాటు చేయవచ్చని తెలుస్తోంది. అమెరికాలోని న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ తరహాలో తెలంగాణ ప్రభుత్వం ఈ భారీ టవర్‌ను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై ఇటీవల స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, టీస్క్వేర్‌ను 24 గంటల పాటు పనిచేసేలా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. యాపిల్ వంటి అంతర్జాతీయ బ్రాండ్లు తమ అవుట్‌లెట్లను ఏర్పాటు చేసేలా ప్రోత్సాహం అందించాలని స్పష్టమైన సూచనలు చేశారు.టీస్క్వేర్‌ను కేవలం వాణిజ్య సముదాయంగా కాకుండా హైదరాబాద్‌కు వచ్చే పర్యాటకులకు ఒక ప్రధాన ఆకర్షణగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టులో భారీ వీడియో బిల్ బోర్డులు, మెరుగైన పార్కింగ్, యుటిలిటీ జోన్ వంటివి ఏర్పాటు చేయనున్నారు. తద్వారా పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడంతో పాటు ప్రకటనలు, ఇతర మార్గాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, యాపిల్ స్టోర్‌ను టీస్క్వేర్‌లో ఏర్పాటు చేయడంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

ప్రతియేటా నుమాయిష్‌కు పెరుగుతున్న ఆదరణ

-5వ తేది వరకు 16లక్షలకు పైగా నుమాయిష్‌ను తిలకించిన సందర్శకులు

గోషామహల్,ఫిబ్రవరి 6ప్రభాతవార్త: విద్యుత్ కాంతుల వెలుగు జిలుగులు....కళ్లు చెదిరే ఇంటీరియర్ డెకరేషన్....భారీ పరిశ్రమలుమొదలుకొని కుటీర పరిశ్రమల్లో తయారైన ఉత్పత్తుల ప్రదర్శన....ప్రత్యేక ఆకర్షణగా నిలిచే హస్తకళా రూపాలు.. అలరించే చుక్‌చుక్ రైలు....గాలిలో తేలిపోయే అననుభూతిని కలిగించే రంగుల రాట్నం..నోరూరించే తినుబండారాలు....తదితర అన్ని హంగులతో నడుస్తున్న 'నుమాయిష్' సందర్శకులను విశేషంగా అలరిస్తోంది.85వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శలో సందర్శకులను ఎంతో ఆకట్టుకుంటుంది.గురువారం ఒక రోజు మాత్రమే 50వేలమం దిపైగా సందర్శకులు నుమాయిస్‌ను తిలకించి నట్లు సొసైటి సుఖేష్‌రెడ్డి తెలిపారు.నగర ఖ్యాతిని విదేశాలకు సైతం వ్యాప్తి చేస్తుంది.ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చే సందర్శకులు ఎగ్జిబిషన్‌ను తిలకించి ఆనందాన్ని పొందుతున్నారు.ప్రపంచమే ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిన నేటి తరుణంలో 85వ నుమాయిష్ ప్రదర్శన సందర్శకులను అమితంగా అకట్టుకోవడంతోపాటు నేటికి ప్రజల్లో నేటికి ఏమాత్రం ఆదరణ తగ్గలేదు.చిన్నా.పెద్దఅనే తారత మ్యం వయోభేదం లేకుండా అందరు కలిసి కట్టుగా కుటుంబసమేతంగా సందర్శించడం జరుగు తుంది.ప్రైవేట్ సంస్థలతోపాటు కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలకు చెందిన స్టాళ్లు కూడా ఎంతో వినియోగ దారులను ఆదరణను చూరగొంటున్నాయి.డ్వాక్రా మహిళలకు కూడా ఎగ్జిబిషన్‌లో స్థానం కల్పించారు.పేరొందిన బ్యాంక్‌లు,వివిధ ప్రభుత్వశాఖలు పేరొందిన కార్పొరేట్ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నాయి.నెలకొల్పిన స్టాళ్లలో తమ సరి కొత్త ఉత్పత్తులను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచారు.పేరొందిన ఎలక్ట్రానిక్స్ స్టాళ్లతోపాటు కొనుగొలు దారులకు ఎంతో వెసులు బాటు కల్పిస్తున్నారు.మరికొన్ని సంస్దలు ప్రత్యేకంగా పలు ఉత్పత్తుల కొనుగొలుపై డిస్కౌంట్ రేట్ల ద్వారా అమ్మకాలు చేస్తున్నారు.అలంకరణ సామాగ్రి,ఇంటీరియర్,ఆర్టికల్స్,వస్త్రాలు,క్రాకరీ ఉత్పత్తులు, కార్పెట్లు,చద్దర్లు,దుప్పట్లు,తినుబండారాలు,పచ్చళ్లు,తదితరాలు ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి. మహి ళలె మెచ్చే హైదరాబాదీ గాజులు,పట్టుచీరలు, కాలా నుగుణంగా వస్తున్న సరికొత్తడిజైన్లతో కూడిన యువతులు దుస్తులు,పిల్లలు,మెచ్చే రెడీమేడ్ దుస్తులు, వైరైటి ఆలంకరణ సామాగ్రి అన్ని వయ స్సుల వారిని ఆకర్షించే వస్త్రాలు,మహిళలు పిల్లల ను ఆకట్టుకునేందుకుగాను ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

చుక్ చుక్ రైలు...

అన్ని వయస్సుల వారిని గత 37 రోజులుగా నుమాయిష్‌లో చుక్‌చుక్ రైల్,ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు అందరినీ అలరిస్తూ ఎగ్జిబిషన్‌ను పూర్తిగా చుట్టు వచ్చే బుల్లి రైల్,ఆకాశాయనం చేసిన అనుభూతిని కలిగించే రంగుల రాట్నాలు వయో భేదం లేకుండగా అందరి ఆదరణను చూరగొంటున్నాయి.ఎంచక్కా ఎగ్జిబిషన్ అంతా నిమిషాలలో చుట్టి వచ్చేందుకుగాను వీలు కలిగించిన చుక్‌చుక్ రైల్ ఎక్కాలని సందర్శకులను ఉత్సాహం చూపుతున్నారు. వివిధ పోలీస్‌స్టేషన్ల నుంచి వచ్చిన ట్రాఫిక్ పోలీసు పోలీసు అధికారులకు,సిబ్బందికి సూచనలు చేస్తూ సందర్శకులకు,వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చర్యలను తీసుకుంటున్నారు.ప్రధాన రహదారి వరకు నిఘా కెమెరాలలో కూడా సందర్శకులను గమనిస్తున్నారు.

బంజారాహిల్స్ కెబిఆర్ పార్క్‌లో కనువిందు చేస్తున్న నెమళ్లు

కూకట్‌పల్లిలో విషాదం

-ఆఫీస్ భవనం నుంచి దూకి యువతి ఆత్మహత్య

అనిత ఫైల్ ఫోటో

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త కె.పి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్న యువతి కార్యాలయ భవనం మూడో అంతస్తు నుంచి దూకి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా మడ్డినాయనిపల్లి మండలం గనుగుపెంట గ్రామం కూనపల్లి వాసి పున్నగు రాధ కుమార్తె పున్నగు అనిత (23)కు 2021లో బాచుపల్లి రేణుక యెల్లమ్మ కాలనీకి చెందిన దారా శ్రీనివాసులు (32)తో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఒక ఆడబిడ్డ ఉంది. ప్రస్తుతం వారు బాచుపల్లిలో నివాసం ఉంటున్నారు. అనిత కె.పి.హెచ్.బి పరిధిలోని సీబీసీఐడీ కాలనీలో ఉన్న ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 4వ తేదీ ఉదయం విధులకు హాజరైన ఆమె మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో కార్యాలయ భవనం మూడో అంతస్తు నుంచి దూకింది. ఈ ఘటనలో ఆమె తల, ముఖం, శరీరానికి తీవ్ర గాయాలు అయ్యాయి. అనిత స్నేహితురాలు ఆమె మొబైల్ ఫోన్ ద్వారా తల్లి పున్నగు రాధకు సమాచారం అందించింది. వెంటనే సహచరులు ఆమెను నిజాంపేటలోని హోలిస్టిక్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ విషయాన్ని భర్త శ్రీనివాసులకు కూడా తెలియజేశారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు స్వగ్రామం నుంచి కె.పి.హెచ్.బికి బయలుదేరగా, సాయంత్రం సుమారు 5.40 గంటల సమయంలో చికిత్స పొందుతూ అనిత మృతిచెందినట్లు సమాచారం అందింది. మృతురాలికి తరచుగా తల తిరుగుడు, రక్తహీనత సమస్యలు ఉండేవని, ఆరోగ్య సమస్యల కారణంగా మానసికంగా బాధపడుతూ ఈ చర్యకు పాల్పడి ఉండవచ్చని ఆమె తల్లి పోలీసులకు తెలిపింది. తన కుమార్తె మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు విచారణ అధికారి ఎస్ఐ కే. లింగం తెలిపారు.

నగరానికి తరలిస్తున్న గంజాయి పట్టివేత

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: వైజాగ్ నుంచి హైదరాబాద్ తరలిస్తున్న గంజాయిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన సరూర్‌నగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. కరీంనగర్ జిల్లా భీమ దేవరపల్లికి చెందిన మాలోతు వంశి(20), గుంటూరు జిల్లాకు చెందిన షేక్ హర్షద్‌రోషన్(20) వైజాగ్ నుంచి హైదరాబాద్‌కు 1.2 కిలోల గంజాయిని హైదరాబాదుకు తరలిస్తున్నారు. ఎల్బీనగర్ ప్రాంతంలో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా వంశీ, హర్షద్‌రోషన్‌ల వద్ద గంజాయి లభ్యమయింది. వైజాగ్ నుంచి రూ.20 వేలకు కిలో చొప్పున గంజాయిని కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి గంజాయి స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

ఆర్టీసీ బస్సు కింద పడి ద్విచక్ర వాహనదారుడి మృతి

ఉప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఒక యువకుడు ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు కింద పడి మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం, రూప్ల తండాకు చెందిన ధరావత్ భద్రు కుమారుడు ధరావత్ మహేష్ (22) బోడుప్పల్‌లో నివాసం ఉంటూ ఫ్లిప్ కార్ట్ సంస్థలో డెలివరీ బాయ్‌గా చేస్తున్నాడు. అయితే శుక్రవారం ఉదయం ఉప్పల్ నుంచి బోడుప్పల్ వెళ్తుండగా మార్గమధ్యలో అనూ పర్నిచర్ వద్ద ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అతను తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని బందువులు డెలివరీ సంస్థ ముందు ఆందోళన నిర్వహించారు. అనంతరం పోలీసులు సర్టిచెప్పి పంపించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు

-ఈ నెల 9నుంచి దరఖాస్తులు సమర్పించాలి
-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త: సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్, జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్పర్సన్ హరిచందన దాసరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నదని తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు 2026 -2028 సంవత్సరానికి గాను కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సాగిన దక్షయజ్ఞం హరికథా గానం

-అతిథిగా ఆదాయపు పన్నుల శాఖ విశ్రాంత ముఖ్య కమిషనర్ డాక్టర్ రఘు

హరికథభాగవతారిణి రేఖను సత్కరిస్తున్న ఆదాయపు పన్నుల శాఖ విశ్రాంత ముఖ్య కమిషనర్ డాక్టర్ పి.రఘు

చిక్కడపల్లి ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త) : ప్రముఖ హరికథా భగవతారిణి ఆర్. రేఖ ఆలపించిన దక్షయజ్ఞం హరికథా కాలక్షేపం భక్తులను, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. శుక్రవారం రాత్రి నల్లకుంటలోని శృంగేరి శంకరమఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఐఎఎస్ అధికారి ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదినోత్సవాలను పురస్కరించుకుని 'హరికథా మహోత్సవాల'లో భాగంగా హరికథ భగవతారిణి ఆర్ రేఖ చే దక్షయజ్ఞం హరికథాగానం జరిగింది. పురాణ గాథలోని భక్తి, రౌద్ర రసాలను తన అద్భుతమైన వాక్పటిమతో, గాత్రంతో రేఖ కళ్లకు కట్టినట్లు వివరించారు. ముఖ్య అతిథిగా ఆదాయపు పన్నుల శాఖ విశ్రాంత ముఖ్య కమిషనర్ డాక్టర్ పి.రఘు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంతరించిపోతున్న హరికథా కళను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఆర్. రేఖ వంటి కళాకారులు ఈ సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని కొనియాడారు. మరో విశిష్ట అతిథి నేషనల్ బుక్ ట్రస్ట్ పాలకవర్గ సభ్యుడు వల్లీశ్వర్ మాట్లాడుతూ హరికథ అనేది కేవలం వినోదం మాత్రమే కాదని, అది ధర్మ ప్రచారానికి ఒక గొప్ప సాధనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కళాభిమానులు పాల్గొని హరికథా గానాన్ని ఆస్వాదించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వి.హర్షవర్ధన్, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. హరికథా గాన కార్యక్రమానికి వయోలిన్‌పై ధూళిపాల శ్రీనివాసమూర్తి, మృదంగంపై రాయప్రోలు సుధాకర్ వాద్యసహకారాన్ని అందించారు.

ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రియల్ ఎస్టేట్ బాధితుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గారె వెంకటేష్

ముషీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: ప్రభుత్వ భూములు ఆక్రమించి, వెంచర్లు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ బాధితుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గారె వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం దోమలగూడలోని రాష్ట్ర కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ సంస్థల మోసాల పట్ల కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణ రియల్ ఎస్టేట్ అథారిటీ రేరా చట్టం కొనుగోలుదారులకు రక్షణ కోసం అని, దీనిని సంప్రదించిన తరువాతనే వినియోగదారులు కొనుగోలు చేయాలని అన్నారు. నగరానికి నలుమూలలా ఓఆర్ఆర్ చుట్టూ నిత్యం కొత్త కొత్త రియల్ ఎస్టేట్ సంస్థలు పుట్టుకొస్తున్నాయని, వీరిపట్ల కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం కూడా వీరి పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు సంపూర్ణ జ్యోతి, అనిత, శోభ, మహేశ్వరి, కమల, రాజ్యలక్ష్మి, మానస తదితరులు పాల్గొన్నారు.

అచ్చయ్యనగర్‌లో నాలా ఆధునీకరణ పనులు ప్రారంభం

నాలా ఆధునీకరణ పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్ ఆలె భాగ్యలక్ష్మి

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు గౌలిపురా డివిజన్ కార్పోరేటర్ ఆలె భాగ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం డివిజన్‌లోని అచ్చయ్యనగర్‌లో సుమారు రూ.21.75లక్షలతో చేపట్టిన నాలా ఆధునీకరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లుగా కోట్లాది రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, సామాజిక భవనాలు, మంచినీటి పైప్‌లైన్, నాలాలు తదితర అభివృద్ధి పనులను స్థానిక ప్రజల, అధికారుల సహకారంతో చేపట్టినట్లు తెలిపారు. ఇక ముందు సైతం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానారు. కార్యక్రమంలో బస్తీవాసులు సి.శ్రీరాములు, ఐ.శ్రీకాంత్, నేత లు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, జి.రఘుకాంత్, కె.రాజ్ కుమార్, రమేష్ యాదవ్,సిహెచ్.రి సంగ్,హరీష్, ఎస్.రవి పాల్గొన్నారు.

అప్పులపాలు చేసిన రెండు పార్టీలకు బుద్ధిచెప్పాలి : నాగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

నిజాంపేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

తెలంగాణను అప్పుల కూపంలోకి నెట్టిన రెండు పార్టీలకు రానున్న పురపాలిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, మేడ్చల్ జిల్లా ఎస్సీ మోర్చా ఎన్నికల జోనల్ ఇంచార్జ్ డాక్టర్ దాసి నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని పలు మున్సిపాలిటీల పరిధిలో వార్డులలో పర్యటిస్తూ బీజేపీ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసి నాగరాజు మాట్లాడుతూ పదేళ్లు పాలించిన బీఆర్ఎస్, రెండేళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలుపుతూ కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వుడ్ అభ్యర్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షు లు, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఇంచార్జ్ కరుణాకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య, శివకుమార్, అనిల్ పాల్గొన్నారు.

పేదలకు కళ్యాణ లక్ష్మీ పథకం ఉపయోగం

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: పేదింటి పిల్లలు వివాహ అవసరాలకు కళ్యాణ లక్ష్మీ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ మండలం పరిధిలోని 19 కుటుంబాలకు 1.16వేలు రుపాయలు చొప్పున చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కూతుర్లు కళ్ళలో ఆనందాన్ని నింపడమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీ గణేష్ తెలిపారు. అర్హులందరికి పథకాన్ని అందించే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు.

డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచాం : ఎమ్మెల్యే తలసాని

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కంటోన్మెంట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో మెరుగు పరిచామని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మోండా మార్కెట్ ప్రధాన రోడ్డుపై 3.50 లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ పనులు ఎమ్మెల్యే ప్రారంభించారు. 2014 మందు నేటికి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనపడుతుందని తలసాని పేర్కొన్నారు. డైనేజీ వ్యవస్థను ఆధునీకరించిన నేపథ్యంలో సమస్యలు దాదాపు తీరాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దీపిక, బోయిన్‌పల్లి సర్కిల్ డిసి డాకు నాయ క్, వాటర్ వర్క్స్ డిజిఎం ఆశిష్ నేతలు తలసాని శివ యాదవ్, రాములు,ఓదెల సత్యనారాయణ,ప్రమోద్, మహేందర్, మధు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నిజాంపేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : చెట్ల నరికివేత, విద్యుత్ నిర్వహణ పనుల నేపథ్యంలో నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బాచుపల్లి అసిస్టెంట్ ఇంజనీర్ ఎ.శశిధర్ ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ అపర్ణ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కోకాకోలా ఇండస్ట్రియల్ ఏరియా, సాయి అనురాగ్ కాలనీ, కావ్య అవెన్యూ, అపర్ణ ప్రాంతం, డాల్ఫిన్ అపార్ట్‌మెంట్లు, అలాగే 11 కేవీ ఏసీ టైర్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కెఆర్‌సిఆర్ హరిత వనం కాలనీ, కెవిఆర్ రెయిన్‌బో కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ అంతరాయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని, పనులు పూర్తయిన వెంటనే సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.

విత్తనాలు కార్పొరేట్ల గుప్పిట్ల నుంచి రైతు అజమాయిషీలోకి రావాలి

-రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:

అంతరించి పోతున్న దేశీయ,సాంప్రదాయ విత్తనాలను కాపాడుకుంటూ,వాటి నిర్వహణను కంపెనీలు, కార్పొరేట్ల గుప్పిట్ల నుంచి రైతు అజమాయిషీ లోకి తీసుకు రావాలని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పిలుపునిచ్చారు. నేడు బహుళ జాతి కంపెనీలు హైబ్రిడ్ విత్తన వ్యాపారంతో రాష్ట్ర ప్రభుత్వాలను శాసిస్తున్నాయి అని సాంప్రదాయ విత్తనాలతో నే వాటికి చెక్ పెట్టాలని పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాసుపల్లిలోని ఎర్త్ సెంటర్‌లో సెంటర్‌ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సీజీఆర్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ మూడు రోజుల పాటు నిర్వహిస్తోన్న తెలంగాణ ద్వితీయ వార్షిక విత్తన పండుగకు ముఖ్య అతిథి గాహేజరయ్యారు. ఈసందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీలు దేశంలో వేల కోట్ల రూపాయలు సంపాదిస్తూ కూడా ఐటీ, మార్కెట్ ఫీజు మినహాయింపు పొందుతున్నాయన్నారు. ప్రభుత్వం నిషేధించిన విత్తనాలను కూడా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాయన్నారు. కలుపు మందులు చాలా విష పూరితమని, అయినా ఎరువుల దుకాణాలలో దొరకడం శోచనీయం అన్నారు. మనకు వనరులు, అవకాశం ఉన్నప్పటికీ సాంప్రదాయ విత్తనాలను పండించడం లేదన్నారు. ఇప్పటికయినా మేల్కొనకపోతే ఒకవంక వాతావరణ మార్పుల దుష్ప్రభావం, మరో వంక బహుళ జాతి కంపెనీల చేతిలో ఇబ్బందుల పాలవుతామని కోదండరెడ్డి హెచ్చరించారు. సాంప్రదాయ విత్తనాల వినియోగానికి, రైతుల హక్కులు కాపాడడానికి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్

స్టాళ్లను పరిశీలిస్తున్న రైతు కమిషనర్ చైర్మన్ కోదండరెడ్డి తదితరులు

చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అనంతరం విత్తన స్టాళ్లను ఆయన ప్రారంభించి సందర్శించారు. ఈకార్యక్రమంలో సిజిఆర్ ప్రెసిడెంట్ లీలా లక్ష్మారెడ్డి ప్రసంగిస్తూ ఆహారం లోనే ఆరోగ్యం ఉందని, దురదృష్టవశాత్తు ఆ ఆహారం కల్తీ అయ్యిందన్నారు. రాబోయే తరాల కోసం సాంప్రదాయ విత్తనాలను రక్షిద్దామని పిలుపునిచ్చారు. ఆర్టీఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ మానవ సమాజానికి రైతు చేస్తున్న సేవలో విత్తన పండుగ కూడా ఒకటని అన్నారు. గత ఏడాది నిర్వహించిన విత్తన పండుగ లో 50 స్టాళ్లు ఏర్పాటు చేయగా, ఈసారి 75 స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆహార వ్యవస్థ లో తీవ్ర మైన మార్పులు వచ్చి ప్రపంచ వ్యాప్తంగా జన్యు సంపద ప్రమాదంలో పడిందని, వాటిని కాపాడటమే విత్తన పండుగ ప్రధాన ఉద్దేశ మని పర్యావరణ వేత్త, కార్యక్రమ కన్వీనర్ దొంతి నర్సింహారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యుడు గోపాల్ రెడ్డి, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ భాస్కర్ మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ కన్వీనర్ జాకోబ్, జిల్లా అటవీ శాఖాధికారి రోహిత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా బిఎంఎస్ మహాసభలు

చిక్కడపల్లి ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త) : భారతీయ మజ్దూర్ సంఘ్ 21వ జాతీయ మహాసభల ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో కార్మికులు అత్యంత కీలకమైన శక్తి గా అవతరించడం ఖాయమని అని బి ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, జిహెచ్ఎంసి బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ తెలిపారు. ఒడిశా రాష్ట్రం పురీలో ప్రారంభమైన మహాసభలో పాల్గొనేందుకు శుక్రవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సభలను కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశంలోని అసంఘటిత రంగ కార్మికులందరికీ సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈశ్రమ్ పోర్టల్ ద్వారా వారిని ఒకే గొడుగు కిందికి తెస్తున్నామని కేంద్ర మంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారన్నారు. కార్మికులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కనీస వేతనాల విధానంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, కేవలం కార్మిక శ్రేయస్సు కోసం పనిచేస్తున్న బీఎంఎస్ వంటి జాతీయ సంఘాల కృషిని కేంద్ర మంత్రి అభినందించారన్నారు. మహాసభల ద్వారా కార్మిక లోకానికి దిశానిర్దేశం చేసే పలు కీలక అంశాలపై చర్చించబోతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త కార్మిక కోడ్‌లపై , కార్మికులకు బి ఎం ఎస్ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కనీస ఈపీఎఫ్ పెన్షన్ రూ.1000 నుండి రూ. 7500 పెంచాలని,, అదే విధంగా ఈ ఎస్ ఐ సీలింగ్ 21000 నుండి 35000 పెంచాలని ప్రస్తావించారు.

భారతీయ మజ్దూర్ సంఘ్ 21వ జాతీయ మహాసభలలో పాల్గొన్న బి ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, జిహెచ్ఎంసి బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ

కేంద్ర బడ్జెట్‌ను అర్థం చేసుకోవడం ప్రతి పౌరుడి కనీస బాధ్యత

- చాటెర్డ్ అకౌంటెంట్ వై.వి. భానునారాయణరావు

-టిఏపిటిబిఏ అధ్యక్షుడు సిఏ చంద్రశేఖర్ వేముల

హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

దేశ భవిష్యత్తు వృద్ధిపై దృష్టితోనే కేంద్ర బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టారని ప్రముఖ చాటెర్డ్ అకౌంటెంట్ వై.వి. భానునారాయణ రావు తెలిపారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ (టిఏపిటిబిఏ) "యూనియన్ బడ్జెట్ 2026 విశ్లేషణ" అంశంపై సికింద్రాబాద్‌లో స్పీకర్ మీట్ నిర్వహించింది. ఈ మీట్‌కు సీఏ పంకజ్ సంచేటి అధ్యక్షత వహించగా టిఏపిటిబిఏ కార్యదర్శి సీఏ ఆశిష్ జోషి, కోశాధికారి సీఏ సోమేశ్వర్ నేమాని, ఉపాధ్యక్షుడు సీఏ నారాయణ రావు, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు రమణ రెడ్డి, కలహస్తి శ్రీనివాస, వెంకట్‌రామ్, మాజీ అధ్యక్షులు రామ్‌దేవ్ భూటాడా, హితేష్ జైన్, రితేష్ మిట్టల్, మహేష్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మురళీ మోహన్ పాలోడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.వి. భానునారాయణ రావు మాట్లాడుతూ 2047 నాటికి విక్షిత్ భారత్ కోసం ఆకాంక్షను కేంద్ర బడ్జెట్ పునరుద్ఘాటిస్తుందని, కేంద్ర బడ్జెట్ లో నియమాల పాటింపుపై కఠినమైన నిఘా ఉందన్నారు. పన్ను చట్టాల సరళీకరణ మరియు స్పష్టతను కేంద్ర బడ్జెట్ 202627 నొక్కి చెప్పిందన్నారు. భారతీయ పన్ను వివాద చట్రంపై ఒత్తిడిని తగ్గించేందుకు పెరిగిన వ్యాజ్యాల పెండింగ్‌ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని, క్లెయిమ్‌లను వాదించడానికి అవసరమైన పన్ను డిపాజిట్ మొత్తాన్ని తగ్గించడం, అసెస్‌మెంట్ మరియు పెనాల్టీ ప్రొసీడింగ్‌లను ఏకీకృతం చేయడం, పన్ను చెల్లింపుదారులు తిరిగి మూల్యాంకన దశలో నవీకరించబడిన రిటర్న్‌లను దాఖలు చేయడానికి అనుమతించడం ఈ బడ్జెట్ ముఖ్యమైనవని తెలిపారు. చంద్రశేఖర్ వేముల మాట్లాడుతూ యూనియన్ బడ్జెట్‌ను అర్థం చేసుకోవడం ప్రతి పౌరుడి కనీస బాధ్యత అని, అది దేశ ఆర్థిక దిశను చూపడమే కాకుండా ప్రభుత్వ ప్రాధాన్యతలను కూడా ప్రతిబింబిస్తుందని అన్నారు. అలాగే, యూనియన్ బడ్జెట్ సరైన విధంగా అమలు చేయడంపై సామాన్య పౌరుల భవితవ్యం ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సీఏ సతీష్ సరాఫ్ జీఎస్టీ ప్రతిపాదనలపై విశదంగా వివరించారు.

యూనియన్ బడ్జెట్ 2026 విశ్లేషణ" అంశంపై మాట్లాడుతున్న ప్రముఖ చాటెర్డ్ అకౌంటెంట్ వై.వి. భానునారాయణ రావు, చిత్రంలో టిఏపిటిబిఏ అధ్యక్షుడు సిఏ చంద్రశేఖర్ వేముల

సమాజంలోని ప్రతి వ్యక్తికి విద్య ఎంతో అవసరం

-రాష్ట్ర మైనారిటి కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ

చార్మినార్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : సమాజంలోని ప్రతీ వ్యక్తికి విద్య ఎంతో అవసరమని విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలంగాణ రాష్ట్ర మైనారిటి కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ అన్నారు.పాతబస్తీ కిల్వత్‌లోని ఉర్దూ మస్కాన్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కాట్ అకాడమీ ర్యాంకులు సాధించిన విజేతలకు ఆయన మెమోంటోలు,సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు చదువు విషయంలో పిల్లలను అన్ని విధాల ప్రోత్సహించాలని, విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు .కాట్ ఆకాడమీ చైర్మన్ డాక్టర్.మహ్మద్ అన్వర్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే దేనినైనా సులభంగా సాధించవచ్చునని తెలిపారు.సైన్సు రంగాలలో విద్యార్థులను ప్రోత్సహించలనే ఉద్దేశ్యంతోనే కాట్ అకాడమీ పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలను అంతరిక్ష పరిశోధన సంస్థలను తిలకించటానికి తీసుకెళ్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్షదీప్ కళాశాల డైరెక్టర్ అక్రం అలీ, సఫియుల్లా విద్యాసంస్థల డైరెక్టర్ సఫియుల్లా ఎజాజ్‌తో పాటు కాట్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మైనారిటి కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ,కాట్ అకాడమీ చైర్మన్ డాక్టర్.మహ్మద్ అన్వర్

దేశానికి ఉత్తమ శాస్త్రవేత్తలుగా విద్యార్థులను అందించడమే లక్ష్యం : జయ ప్రకాష్

అత్తాపూర్ ఫిబ్రవరి6, ప్రభాతవార్త :

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తి ని వెలికి తీసి భావి భారత శాస్త్రవేత్తలను అందించాలనేదే తమ లక్ష్యమని కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలోని ఆదిత్య టాలెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ సంకూరి జయ ప్రకాష్ అన్నారు. శుక్రవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల కాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్ఞాన సామర్థ్య పరీక్ష ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యా ర్థులను ఆయన అభినందించారు. కాట్ నిర్వహించిన పరీక్షలలో ఆదిత్య టాలెంట్ హైస్కూల్ కి చెందిన విద్యార్థి పి.వికాస్ రెడ్డి 7వ ర్యాంక్ సాధించిన హాంకాగ్ స్పేస్ మూజియం ట్రిప్ కు ఎంపిక కావ డం సంతోషంగా ఉదన్నారు. అలాగే విద్యార్థులు ఇ.మనోజ్ కుమార్ , ఎం.పుష్ప, ఎస్.లస్యా జాతీయ స్థాయిలో 98వ స్థానంలో, ప్రవీణ్ కుమార్ బాలరామ్ 130వ ర్యాంక్ సాధించి కాట్ అకాడమీ బెంగుళూరులోని ఇస్రో సెంటర్ సందర్శన ట్రిప్‌కు ఎంపికయ్యార న్నారు. వి.ప్రవీణ్ 17వ, కే.శ్రీకాంత్ రెడ్డి 22వ ర్యాంక్‌లతో (కొలకత్తా), కే.ఐశ్వర్య 211వ, ర్యాంక్ రాజీవ్ యాదవ్ 235వ ర్యాంక్ సాధించి హైదరాబాద్‌లోని ట్రిప్‌కు ఎంపికైనట్లు సంకూరి జయ ప్రకాష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనితా రామక్రిష్ణ, ప్రిన్సిపాల్ క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

వినతి పత్రంతో సిఐటియు నేతలు శ్రవణ్ కుమార్, కిషన్

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : సిఐటియు చాంద్రాయణగుట్ట కమిటీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్మికుల సమావేశం శుక్రవారం బాబానగర్‌లో జరిగింది. సిఐటియు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్, సిఐటియు జోన్ కన్వీనర్ ఎస్.కిషన్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కార్డులను వెంటనే రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విబి జీ రాంజీ చట్టం, విత్తన బిల్లు చట్టం, ఎల్ఐసిలో 100 విదేశీ పెట్టుబడులు అనుమతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వా ల న్నారు. కార్మిక సమస్యలు పరిస్కారానికై ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం చార్మినార్ జోనల్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసి కార్మికులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

చిక్కడపల్లి ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త) గాంధీనగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించిన జిహెచ్ఎంసి లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ పావని వినయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జి హెచ్ఎంసి అధికారులను,సిబ్బందిని జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గడిచిన 5 ఏళ్లుగా ముషీరాబాద్ నియోజకవర్గం లోనే గాంధీనగర్ డివిజన్ అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలిచిందని, అందుకు జిహెచ్ఎంసితో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో తమకు సహకరించారని అన్నారు. రాబోయే రోజుల్లో తమపై మరింత బాధ్యతలు పెరుగుతాయని, అందుకు అనుగుణంగా మారిన జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని నూతన అధికారులు, సిబ్బంది తమకు సహకరించి గాంధీనగర్ డివిజన్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. గత 5 ఏళ్లలో అధికారులు, సిబ్బంది పై చేసిన ఒత్తిడిని అన్యథా భావించకుండా ప్రజా సేవకు సహకరించిన ప్రతి ఒక్క ప్రభుత్వ శాఖ అధికారులకు,సిబ్బందికి కార్పొరేటర్ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ గారు, సర్కిల్ 40, కవాడిగూడ సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఆర్.పుష్పలత, సానిటైసేషన్ డి ఇ భార్గవ్, ఎఈ మల్లికార్జున్, ఇంజనీరింగ్ ఎఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణమోహన్, వర్క్ ఇన్స్పెక్టర్లు శంకర్, మల్లేష్, యుబిడి సూపర్వైజర్ వంశి, ఎలక్ట్రికల్ ఎడిఈ శ్రీనివాస్, ఎఈలు, సంతోష్, గోపాల కృష్ణ, అనిల్ కుమార్, రాంకి ఇన్చార్జి సాయి, ఎంటమోలజీ సూపర్వైజర్ రమేష్, స్ట్రీట్ లైట్స్ సిబ్బంది బాలు నాయక్, రాజు మరియు డివిజన్ జిహెచ్ఎంసి జవాన్లు, ఏస్ఎఫ్ఎ లు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

కూకట్‌పల్లిలో ఆరు లక్షల విలువైన రాగి వైరు స్వాధీనం

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

కుకట్‌పల్లి పోలీసులు సుమారు రూ.6 లక్షల విలువైన 500 కిలోల కాపర్ కేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో ఒక ద్విచక్ర వాహనం రెండు చరవాణిలు దుండగుల నుండి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఏడు బండిళ్ల కాపర్ ఆర్మర్డ్ కేబుల్స్‌ను దొంగతనం చేసినట్లు కూకట్‌పల్లిలో సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఉల్లి కునాల్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై పోలీసులు దొంగతనం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు సందర్భంగా ఈనెల 5వ తేదీ కూకట్‌పల్లి పోలీసులు అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను గుర్తించారు. వారు మకుట త్రిపుర సైట్‌లో సెక్యూరిటీ సిబ్బందిగా పనిచేస్తున్నారని తెలిసింది. విచారణ చేయగా వారు నేరానికి పాల్పడ్డామని అంగీకరించారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.6 లక్షల విలువైన 500 కిలోల కాపర్ కేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులైన రాయదుర్గం ప్రాంతానికి చెందిన సెక్యూరిటీ లఖీంద్ర బోరువా(26) , కోకాపేట ప్రాంతానికి చెందిన సెక్యూరిటీ గార్డు అనుపమ్ గోగోయ్ (26), కోకాపేటకు చెందిన నీతు దాస్(25), కోకాపేటకు చెందిన నబజ్యోతి దాస్(27)లైన నిందితులందరూ అస్సాం రాష్ట్రం నుండి సెక్యూరిటీ విధుల నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చి, నానక్‌రాంగూడ ప్రాంతంలో నివసిస్తున్నారు.

కేబుల్ వైర్లు, బైక్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

మద్యం సేవించడం, ధూమపానం వంటి దురలవాట్లకు బానిసలై, విలాసవంతమైన అవసరాలను తీర్చుకునేందుకు దొంగతనాలకు పాల్పడ

పారిశుధ్య సమస్యలు,లైట్ల ఏర్పాటుకు చొరవ చూపాలి

బోయిన్‌పల్లి డిసీ డాకు నాయక్ కు లేఖ ఇస్తున్న కార్పోరేటర్ టి.మహేశ్వరి.

బేగంపేట ఫిబ్రవరి 6,ప్రభాతవార్త

బేగంపేట డివిజన్ పరిధిలోని ఆలయాలు,మజీద్‌ల వద్ద పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టాలని,అలాగే ఆలయాలు,మజీద్‌ల వద్ద లైట్లు ఏర్పాటు చేయాలంటూ బోయిన్‌పల్లి డీసీ డాకు నాయక్ ను బేగంపేట కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి లేఖ ద్వారా కోరారు. త్వరలో మహాశివరాత్రి,రంజాన్ పర్వదినాలను పురస్కరించుకొని డివిజన్‌లోని ఆలయాలు,మజీద్‌ల వద్ద పారిశుధ్య సమస్య పరిష్కరించి,లైట్లు ఏర్పాటు చేసి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, కోరారు.ప్రతి ఏటా లాగానే ఈ ఏడాది కూడా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కోరారు.కార్పోరేటర్ వెంట డీసీని కల్సిన వారిలో బీఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి ఉన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతాం : ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జవహర్‌నగర్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులకు వంకుస్థాపన చేస్తున్న జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్.

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

ప్రజా అవసరాలను తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ అన్నారు. శుక్రవారం పవెంగళ్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ సాయిబాబా దేవాలయం దగ్గర రూ.45 లక్షల వ్యయంతో, మధురానగర్‌లో రూ.55 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాలుగా ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా పనులు చేపట్టడం జరుగుతుందని ముఖ్యంగా డ్రైనేజీ, తాగు నీరు, రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ వేగవంతంగా పనులు పూర్తి చేయించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రాంతాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపివేధింగా మార్చడమే తమ లక్ష్యమని తెలిపారు. అనంతరం జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు చదువుపై దిశానిర్దేశం చేశారు.

రేపు భారీగా శ్రీబాబా శ్యామ్ రథ శోభయాత్ర ప్రారంభం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సమితి ప్రతినిధులు

సైఫాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:కాచిగూడలోని వీరన్నగుట్ట శ్రీశ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో పాల్గుణ మాసంను పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీన భారీగా శ్రీబాబా శ్యామ్ రథ శోభ యాత్రను నిర్వహిస్తున్నామని సమితి ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి ప్రతినిధులు ఈ రథయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ ఇంద్రకరణ్ అగర్వాల్, వైస్-ఛైర్మన్ లు రాందేవ్ అగర్వాలు, పురుషోత్తం దాస్‌గోయల్ మాట్లాడుతూ 8వ తేదీ ఉదయం చార్మినార్ వద్దగల మహాదేవ్ ఆలయం నుంచి ఈ రథ శోభా యాత్ర ప్రారంభమై అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, ఛాదర్‌ఘట్, నింబోలి అడ్డా మీదగా కాచిగూడలోని శ్రీశ్యామ్ మందిర్ వరకు కొనసాగుతుందని వివరించారు. అనంతరం స్వామికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించబడునని, ఈ రథయాత్రకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొంటారని చెప్పారు. రథయాత్రలో ప్రముఖ భజన గాయకుడు కన్నయ్య మిట్టల్ భక్తిగీతాలను అలపిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో కమిటీ ప్రతినిధులు చంద్రకాంత్ డకోటియా, అమిత్ అగర్వాల్, రాంనిరంజన్ అగర్వాల్, సంతోష్ అగర్వాల్, నర్సింగ్ జైస్వాల్, జీవన్‌భాటి, అభిషేక్ శర్మ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని ఎండీటీ మందులతో నయం చేయవచ్చు

ముషీరాబాద్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి

అవగాహనా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డాక్టర్ మనోజ్‌రెడ్డి

ముషీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: కుష్టు వ్యాధిని ఎండీటీ మందులతో పూర్తిగా నయం చేయవచ్చునని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎండిటీని పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారని ముషీరాబాద్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో స్పర్శ లెప్రసి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి అయిన జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు అంటే 15 రోజుల పాటు ఎన్ఎల్ఈపీ కింద దేశవ్యాప్తంగా కుష్టు వ్యాధి నిర్మూలన కోసం, ప్రజలకు దీనిపై అవగాహన కల్పించటం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వివోను అంతం చేయటం, గౌరవాన్ని కాపాడటం అన్నది ఈ అవగాహనా కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. కుష్టు వ్యాధి మైక్రో బాక్టీరియం లేప్రే అనే బాక్టీరియా వల్ల వ్యాపిస్తుందని, ఈ వ్యాధి రెండు రకాలుగా ఉంటుందని, మొదటిది శరీరం పై ఐదు మచ్చల కన్నా తక్కువ ఉంటే దానిని పాసీ బాసిల్లరి(పిబి) అంటారని, దీనిని ఆరునెలల లోగా నయం చేయవచ్చని, ఐదు మచ్చల కన్నా ఎక్కువ ఉంటే దానిని మల్టి బాసిల్లరి(ఎంబి) అంటారని, దీనిని పన్నెండు నెలల కాల వ్యవధిలో పూర్తిగా నయం చేయవచ్చునని వివరించారు. కుష్టు వ్యాధి అనేది నొప్పి లేని వ్యాధి కావటం వల్ల, దీనిని కనుగొని, వెంటనే చికిత్స అందించటం ద్వారా అంగవైకల్యంను అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ ప్రసాద్, పీహెచ్ఎన్ ఫెల్లిస్, ఏఎన్ఎం విజయ, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మణికొండ డివిజన్‌లోని వివిధ కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి దృశ్యం.

దాసారం బస్తీ వాసులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సంజీవరెడ్డి నగర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఎట్టి పరిస్థితుల్లోనూ మనోధైర్యం కోల్పోవద్దని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దాసారం బస్తీ వాసులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని దాసారం బస్తీకి చెందిన గుడిసె వాసులు, వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు మాట్లాడుతూ ఇంటూరి రమేష్‌తో పాటు మరికొందరు వ్యక్తులు తమ బస్తీలో దౌర్జన్యంగా అక్రమ నిర్మాణాలు చేపట్టారని, వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన స్థానికులపై కిరాయి రౌడీలతో దాడి చేయించి పలువురిని గాయపర్చారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, బాధితులకు న్యాయం జరిగే విధంగా తాను పూర్తిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే సమయంలో దాసారం బస్తీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా కలెక్టర్, ఎస్సి,

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్‌లకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ లేఖలో రాశారు. గత 30 సంవత్సరాలుగా దాసారం బస్తీలో సుమారు 300 నిరుపేద కుటుంబాలు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. కొందరు వ్యక్తులు దౌర్జన్యాలు, దాడులకు పాల్పడి పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టి దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీతో పాటు దాసారం బస్తీకి చెందిన తిమ్మన్న, సూరి, రవి, తిరుమలయ్య, ఆదినారాయణ, దేవేందర్, రంగప్ప, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల నాణ్యతాప్రమాణాలపై విచారణ జరపాలి : బద్దం కొండల్‌రెడ్డి

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కోట్లాదిరూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతలేదని, అధికారులు సమగ్రవిచారణ జరిపి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పాపిరెడ్డినగర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. పాపిరెడ్డినగర్‌లో ఆరునెలల క్రితం స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ చేతుల సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారని, దాదాపు 1.40 కోట్లతో నిర్మిస్తున్న సీసీరోడ్డునిర్మాణపనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించటంలేదని, సక్రమంగా క్యూరింగ్ చేయటంలేదంటూ జోనల్ కమిషనర్‌కు కాలనీ అధ్యక్షులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. పాపిరెడ్డికాలనీలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నుంచి శ్రీభీరప్ప గుడి వరకు, ఇతర ప్రాంతాలల్లో నిర్మాణం చేసిన సీసీ రోడ్డు నాణ్యత ప్రమాణాలతో నిర్మించటంలేదని, పాట సిమెంట్ రోడ్డుపైనే మధ్యలో 3-4 ఇంచుల మందంతో వేశారన్నారు. పాత సీసీరోడ్డుకు ఇరువైపులా 6-7 ఇంచుల మందంతో రోడ్డను వేశారన్నారు. సీసీరోడ్లకు సక్రమంగా వాటర్ క్యూరింగ్ కూడా చేయలేదన్నారు. మూడునెలలుగా రోడ్లన్నీ త్రవ్వి కాలనీ వాసులు, వాహనదారులు రాకపోకలు సాగించకుండా ఇబ్బందులకు గురిచేశారన్నారు. రోడ్ సైడ్‌లో ఉన్న బోర్‌పైప్‌లను సుమారు 40,50 వరకు పైప్‌లను కాంట్రాక్టు ఎవరికి ఇచ్చారో తెలుసుకుని జోనల్‌కార్యాలయంలో వాటిని జమ చేయించాలని డిమాండ్ చేశారు.

ముఖ్యంగా కాలనీలో సీసీరోడ్డు నాణ్యత ప్రమాణాలపై అధికారులు సమగ్రమైన విచారణ జరిపిన తరువాతనే కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించాలని జోనల్ కమిషనర్‌కు కాలనీ అధ్యక్షులు బద్దం కొండల్‌రెడ్డి వినతిపత్రాన్ని సమర్పించారు.

గ్రేట్ సీనియర్లకు ప్రమోషన్లు కల్పించాలి : డాక్టర్ ముజీబ్ హుస్సేనీ

రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవ్ హనుమంతుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గన్‌ఫౌండ్రి,ఫిబ్రవరి 6ప్రభాతవార్త:

స్టాంప్సు,అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో గ్రేట్ 2 సీనియర్లకు వెంటనేప్రమోషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ టిఎన్‌జిఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈమేరకు రిజిస్ట్రేషన్,అండ్ స్టాంప్సు శాఖ కమీషనర్,ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీమ్ హనుమంత్‌ను అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్,సిటి అధ్యక్షులు శ్రీకాంత్‌తో కలిసి వినతిపత్రం అందచేశారు.ఈసందరర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్,అండ్ స్టాంప్సు శాఖలో అన్ని విభాగాలలో పాటు గ్రేట్2 సీనియర్లకు ప్రమోషన్లు కల్పించాలని విన్నవించినట్లు చెప్పారు.అన్ని ఖాళీలతోపాటు త్వరగా భర్తీ చేయాల ని,ఔట్ సోర్సింగ్‌ఉద్యోగులను,రెగ్యులర్ ఉద్యోగులను బదిలీలను త్వరితగతిన నిర్వహించాలని ఐజి రాజీవ్ హనుమంత్‌కు విన్నవించారు.అందుకు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్సిటీలో డిజిటల్ రీసోర్స్ సెంటర్‌కు భూమిపూజ

రీసోర్స్ సెంటర్‌కు భూమిపూజ చేస్తున్న ఉపకులపతి

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో డిజిటల్ రిసోర్స్ సెంటర్(డి.ఆర్.సి), సెంట్రల్ ఇంస్ట్రుమేంటేషన్ ల్యాబ్ భవన నిర్మాణానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి శుక్రవారం ఉదయం భూమిపూజ చేశారు. ఈ డీఆర్సీ భవనాన్ని రూ. 12.9 కోట్ల పీఎం ఉషా నిధులతో నిర్మించనున్నట్లు తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు గతేడాది జనవరి 26న యూనివర్సిటీ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం విదితమే. అందులో ఈ భవన నిర్మాణం సైతం ఉందన్నారు. కాగా పాలనాపరమైన అనుమతులు, నిధుల విడుదల, భవన నిర్మాణ ప్లాన్ రూపొందించుకున్న అనంతరం భూమిపూజ చేసినట్లు వెల్లడించారు. సంవత్సర కాలంలోనే ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఘంటా చక్రపాణి అధికారులను, నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ జి. పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ డా. యల్. విజయా కృష్ణా రెడ్డి, పి. ఎం. ఉషా ప్రాజెక్ట్ నోడల్ అధికారిణి ప్రొ. పల్లవీ కాబడే, డైరెక్టర్ ప్రొ. రవీంద్రనాథ్ సోలమన్, అధికారులు ప్రొ. వెంకట రమణ, ప్రొ. భోజు శ్రీను, ప్రొ. రజనీ, డా. భానోత్ ధర్మ, ఎన్సీ వేణుగోపాల్, ప్రభుత్వ ఇంజనీర్ అనిత, వి.కె.ఆర్. నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్శిటీ ఓఎస్‌డిగా ఆచార్య రవీంద్రనాథ్ సోలమన్

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రత్యేక అధికారిగా (ఓఎస్‌డి)గా ఆచార్య రవీంద్రనాథ్ సోలమన్ నియమితులయ్యారు. ఆచార్య సోలమన్ ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో ఈఎంఆర్‌సి డైరెక్టర్‌గా, కామర్స్ విభాగ ఆచార్యులుగా పని చేస్తున్నారు. ఆయన విశ్వవిద్యాలయం లో 2008వ సంవత్సరంలో కామర్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి, అనేక పాలనా పదవులను నిర్వర్తించారు.


కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసిన జిహెచ్ఎంసి బిజెపి నేతలు గొంటి శంకర్ యాదవ్ అలపురుషోత్తం,కట్ట రమేష్ ముదిరాజ్,సుధీర్ సింగ్ తదితరులు

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఉద్యమకారులు

సైఫాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఈ నెలలో అమలు చేస్తామన్న సమాచారం రావడంతో ఉద్యమకారులు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రాలకు పాలాభిషేకం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆనేక మంది ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫోరం ఛైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర శాసన మండలిలో మహేష్‌కుమార్ గౌడ్ ప్రస్తావించడం జరిగిందని, ఇందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీలను సిఎం దృష్టికి తీసుకువెళతానని ప్రకటించారని, అయితే ఈ నెలలోనే హామీలు అమలు ప్రారంభించాలని సిఎం భావిస్తున్నట్లు ఉన్న సమాచారంతో వారికి ఉద్యమకారుల తరపున ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్కరి వల్ల రాలేదని, 1200 మంది ఉద్యమకారుల ఆత్మ బలిదానాలు, వేలాది మంది ఉద్యమకారుల ఉద్యమ పోరాటాల ద్వారా సిద్ధించిందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు దయానంద్, జగన్ యాదవ్, మంజూష తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

-రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ హెచ్చరిక

మైలార్‌దేవ్‌పల్లి ఫిబ్రవరి6,ప్రభాతవార్త :

రౌడీ షీటర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ కౌన్సింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.... చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు రౌడీ షీటర్లు దూరంగా ఉండాలని ప్రజలతో శాంతియుతంగా మెలగాలని సూచించారు.రాత్రి సమయంలో బయట ఎక్కువగా తిరగరాదని ఎలాంటి బెదిరింపు వసూళ్లు చేయరాదన్నారు. ఏరియాలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని పిడి యాక్ట్ బుక్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏసిపి సుధాకర్, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ,సబ్ ఇన్‌స్పెక్టర్ పైడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏఐజీ గ్లాస్ ఫ్యాక్టరీ వలన తీవ్ర గాలి కాలుష్యం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :

బబ్బుగూడలోని ఏఐఐ గ్లాస్ ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న గాలి కాలుష్యం.

మోతీనగర్ ప్రాంతంలోని బబ్బుగూడ ఏఐఐ గ్లాస్ ఫ్యాక్టరీ వలన తీవ్ర గాలి కాలుష్యం, వేలాది కుటుంబాల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని టీఎస్ పీసీబీకి వినతిపత్రం అందజేశారు. బోరబండ, మోతీనగర్, ఎర్రగడ్డ ప్రాం తాలకు మధ్యలో ఉన్న ఏఐఐ గ్లాస్ ఫ్యాక్టరీ వలన తీవ్ర గాలి కాలుష్యం ఏర్పడి పరిసర ప్రాంతాలలో నివసిస్తు న్న వేలాది కుటుంబాల ఆరోగ్యం, ప్రమాదంలో పడు తుందని స్థానిక నివాస సంఘాల ప్రతినిధులు ఆందోళ న వ్యక్తం చేశారు. ఈ విషయమై బిగ్రేడ్ సితాదెల్ అసోసియేషన్ తరుఫున తిరుపతిరెడ్డి, కల్పతరువు రెసిడెన్సీ తరఫున మాజీ చైర్మన్ లయన్స్ డాక్టర్ చేకూరి హనుమంతునాయుడు, బబ్బుగూడ ప్రాంతానికి చెందిన బోడ నరసింగ్‌రావుతో కలిసి తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్‌పీసీబీకి) అధికారికంగా ఫిర్యాదు చేయడంతో పాటు వినతిపత్రం సమర్పించారు.

బడ్జెట్, రిజర్వేషన్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం

హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

బిసి రిజర్వేషన్లు, బీసీ వర్గాల బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేయడంలో పోటీ పడుతున్నాయని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అన్నారు. శుక్రవారం బిసి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి సంఘాల నేతలు గుజ్జ కృష్ణ, వేముల రామకృష్ణ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. గత 22 సంవత్సరాలుగా స్థానిక, విద్య, ఉద్యోగ, కాంట్రాక్టు తదితర రంగాలన్నింటిలో బీసీలకు 42 రిజర్వేషన్లు ఇస్తామని, అవి లేకుండా ఏ ఎన్నికలకు వెళ్ళమని ప్రకటించిన రేవంత్ రెడ్డి అనంతరం ఆయన ఇచ్చిన హామీని అటకెక్కించారని ఆయన విమర్శించారు. ఒకవైపు ఈ 42 కు అనుకూలంగా జీవో తెచ్చి మరో గత పాలక ప్రభుత్వమైన బిఆర్ఎస్‌తో రహస్య పిటిషన్ వేయించి తప్పించుకున్నారని గుర్తు చేశారు. పిటిషన్ వేయించిన వ్యక్తికి పరిహారంగా మునిసిపల్ చైర్మన్ చేయటానికి గాను, మూడుచింతలపల్లి నుండి ఆ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టడం ద్వారా టిఆర్ఎస్ పార్టీ తన బీసీ వ్యతిరేక వైఖరి మరోమారు చాటుకుందని ఆయన విమర్శించారు. బిజెపి పార్టీ. 42 శాతం రిజర్వేషన్ల అంశంపై అన్ని బిల్లులను పక్కనపెట్టి

బిసి సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, చిత్రంలో గుజ్జ కృష్ణ, వేముల రామకృష్ణ తదితరులు

ధైర్యంగా తాము బిసి వ్యతిరేకులమని ప్రకటించుకున్నారని ఆయన గుర్తు చేశారు. హిందూ ధర్మ రక్షణ అనే బీసీల బలహీనతలను వాడుకొంటున్నారని ఆరోపించారు. బడ్జెట్లో ఏటా 20 వేల కోట్ల కేటాయిస్తామని హామీ ఇచ్చినా కాంగ్రెస్ ఈ రెండేళ్లలో 20వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. కేవలం 4000 కోట్లు మాత్రమే ఖర్చు చేసి మోసం చేసిందని ఆపార్టీపై దుయ్యాబట్టారు.బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఫీజులను తామే కడతామని హామీ ఇచ్చి స్కాలర్‌షిప్,ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాలను అటకెక్కించి బిసి విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలపై ఈనెల 13న అన్ని బిసి, ఇతర సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం : బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్

నిజాంపేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : జీహెచ్ఎంసి నిజాంపేట సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు డిప్యూటీ కమిషనర్ సబీర్ అలీ, టౌన్ ప్లానింగ్ ఏసిపి ప్రసీదను కలిసి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట సర్కిల్‌లో దోమల సమస్య తీవ్రంగా ఉందని, దోమ కాట్లతో ప్రజలు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫాగింగ్ పనులు సక్రమంగా జరగడం లేదని, ప్రతి రెండు రోజులకు ఒకసారి ఫాగింగ్ నిర్వహించి చెత్తను రోజువారీగా తొలగించాలని సూచించారు. అలాగే చెత్త సేకరణ పేరుతో ప్రజల నుంచి ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేయడం తగదన్నారు. నిజాంపేట సర్కిల్‌లో చెత్త సేకరణకు ఒకే విధమైన విధానం, ప్రామాణిక రేట్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సర్వే నంబర్లు 87, 88, 89లో ఉన్న ప్రభుత్వ భూమిలో మోడల్ రైతు

కమిషనర్ సాబేర్ అలీకి వినతిపత్రం అందజేస్తున్న బిక్షపతి యాదవ్

బజార్ ఏర్పాటు చేయాలని కోరారు. తర్క చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేసి, పాపయ్యకుంట పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని, వీధి వ్యాపారుల వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నియమ నిబంధనలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట ప్రధాన కార్యదర్శి సచిన్ రాష్

శాతవాహన నగర్ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు ప్రారంభం

కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు

వనస్థలిపురం ఫిబ్రవరి6,ప్రభాతవార్త

బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని శాతవాహన నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి.ఆర్.ఎస్.అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, నాయకులు అనిల్ చౌదరి, సుధాకర్ యాదవ్,డివిజన్ బి.జె.పి. ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమనాథ్ కాలనీ అధ్యక్షుడు నందిరాజు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి చేసా : కార్పొరేటర్ లచ్చిరెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

వనస్థలిపురం ఫిబ్రవరి6,ప్రభాతవార్త.

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 1 కాలనీలో 7.12 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజ్ పనులు మరియు 19.50 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన సి.సి రోడ్లను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో 7.12 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజ్ మరియు 19.50 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి చీమర్ల,ఆర్ వెంకట్రాంరెడ్డి ప్రధాన కార్యదర్శి ,కల్లు విష్ణు వర్ధన్ రెడ్డి ఐతంమ్, రాజు రమేష్ యల్.ఐ.సి మార్కెటింగు ఫీల్డ్ ఇన్చార్జి సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ జీ.కుమార స్వామి అడ్వైజర్ బి.ఆంజనేయులు ఉపాధ్యక్షులు,జే.శ్రనివాసు రావు మాజీ కాలనీ ప్రధాన కార్యదర్శి టి.అంజల్ రెడ్డి ఇ సి మెంబర్ ,యం. ఎలబోని రజనీ సింగ్ ,జీ.రాజేశ్వర్ కోశాధికారి జి.శ్యామ్ సుందర్ రావు ఈ.సి మెంబర్ అంజల్ రావు,యల్.భూపాల్ రెడ్డి ,సి.నర సింహ్మ రెడ్డి కే.శ్రీనివాస్ రెడ్డి ,యం.శ్రీనివాసు రావు వంగూరు,యం.కోటయ్య ,వి.యస్.ఆర్.ఎ శర్మ మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, నాయకుల కిషోర్ కుమార్, బిజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు కాలనీ వాసులు వయోవృద్ధులు సీనియర్ సిటిజన్స్ కాలనీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మరియు తదితరులు ఉన్నారు.

నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం

మల్కాజిగిరి ఫిబ్రవరి6,ప్రభాతవార్త

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పర్ గూడా పార్టి బస్తీ లో సుమారు 40 లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగ్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు,ఉమేష్ సింగ్, శ్రీనివాస్, బాబు సింగ్,నహీం ఖాన్, ఆనంద్,జ్ఞానేశ్వర్,దీపక్,రాజు, తదితరులు పాల్గొన్నారు

రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొక్క

మలక్ పేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ముసారాంబాగ్ డివిజన్ సలీంనగర్ పార్క్ వద్ద రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను, మూసారంబాగ్ బస్తీ పెద్దబజార్ వరకు రూ. 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి స్థానిక కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. అదే విధంగా డివిజన్ లోని ఫ్రెండ్స్ కాలనీ షెట్టల్ కోర్టు వద్ద రూ.5లక్షలతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్ పనులను కాలనీ వాసులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో టీ జంక్షన్ రోడ్డు, ఫ్రెండ్స్ కాలనీ రోడ్డు, మరియు ఇతర డ్యామేజ్ ఉన్న రోడ్డు పనులను కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. శివ రాత్రి, రంజన్ పండుగలను దృష్టి లో ఉంచుకొని బస్తీ, కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా వారానికి మించకుండా సీసీ రోడ్ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సలీం నగర్ పృథ్వీ, మూసారాంబాగ్ ఎఇ ముబీన్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్తిరెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి ,కృష్ణ రెడ్డి, దేవేందర్, యాదగిరి సురేందర్ ,కొప్పుల దినేష్ ,రాము యాదవ్,వైవి రెడ్డి, చందు, యాది రెడ్డి,సాయినాథ్,పాశ పరశురాం,సురేష్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్‌కు మరమ్మతులు

హయత్ నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

పెద్దఅంబర్ పేట డివిజన్ సాయినగర్ కాలనీతో పాటు సూర్య వంశి కాలనీ మెయిన్ రోడ్డు వద్ద డ్రైనేజీ పైప్ లైన్ లో మురుగు పేరుకుపోయి మురుగునీరు రోడ్లపైకి వస్తుందన్న విషయాన్ని ప్రజల ద్వారా తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ గంట అనుపమ లక్ష్మారెడ్డి వెంటనే స్పందించారు. సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి మున్సిపల్ సిబ్బందిచే మరమ్మత్తులు చేయించారు.

అసెస్‌మెంట్ చేసిన వసూల్‌రాజాలు

-లక్షలు చేతులు మారిన వైనం
-చెయ్యి తడిపితే పని పూర్తి
-బయటకు పొక్కడంతో నీళ్లు నములుతున్న అధికారులు
-పిటిఐఎన్ రద్దుచేసి చేతులు దులుపుకున్న వైనం

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి అధికారుల తీరు ఇష్టారాజ్యంగా మారింది. వారికి సంబంధం లేని సర్కిల్లోని పనులను లక్షలు తీసుకొని చక్కపెట్టేస్తున్నారు. ఇతర సర్కిల్ కార్యాలయానికి చెందిన పనిని సంబంధంలేని మరో సర్కిల్ కార్యాలయం అధికారులు చక్కపెట్టేసి ఏం చక్క లక్షలు జేబులో నింపుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం బయటకు పోకడంతో పాలు పోనీ అధికారులు నీళ్లు నములుతున్నారు. ఈ పని చేసింది వసూలురాజాలే అని బట్టబయలు అయింది. ఈ వ్యవహారం సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జిహెచ్ఎంసి 300 డివిజన్ల విస్తీర్ణం కాకముందు హయాత్‌నగర్ సర్కిల్ పరిధిలోకి వచ్చే మన్సూరబాద్ డివిజన్‌లోని ఓ నివాసానికి అసెస్‌మెంట్ నిమిత్తం సంబంధిత సర్కిల్ కార్యాలయంలో అధికారులను సంప్రదించగా వారు నిరాకరించారు. కోర్టు వివాదాల్లో ఉండడంతో ఆ సర్కిల్ అధికారులు ఆ పనికి ఒప్పుకోలేదు. దీంతో సరూర్‌నగర్ సర్కిల్ అధికారులను సంప్రదించారు. ఈ పనికి సంబంధించి సరూర్ నగర్ సర్కిల్ అధికారులతో లక్షల రూపాయల ఒప్పందం కుదరడంతో పక్క సర్కిల్ పని చేయడానికి ముందుకు వచ్చారు. పని పూర్తి చేయడానికి ఇరువురు ఓ ధర మాట్లాడుతున్నారు. అందులో భాగంగా మన్సూరబాద్‌లోని 3-8-439/1 గల ఇంటి నెంబర్‌కు 2025 ఏప్రిల్ మాసంలో పిటిఐఎన్ నెంబర్ 1050315474 కేటాయించి అసెస్‌మెంట్ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అయితే సరూర్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, ఏఎంసీ శ్రీనివాస్‌రావు లాగిన్ నుంచి ఈ అసెస్మెంట్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ విషయమై డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసును వివరణ కోరగా ఈ వ్యవహారంలో తనకేమీ సంబంధం లేదని ఏఎంసి శ్రీనివాసరావు పంపిన రికార్డుల ఆధారంగానే తాను క్లీన్ చీట్ ఇచ్చానని అన్నారు. సర్కిల్ పరిధిలోలేని అసెస్మెంట్ వివరాలు చూడకుండానే క్లీన్ చిట్ ఎలా ఇచ్చారని ప్రశ్నిస్తే తనకేమీ సంబంధం లేద



అసెస్‌మెంట్ చేసిన రసీదు

ని కిందిస్థాయి నుంచి వచ్చిన దాన్నిబట్టి దానికి క్లియరెన్స్ ఇచ్చానన్నారు. ఈ విషయమై ఏఎంసి శ్రీనివాసరావు ప్రశ్నించగా తన లాగిన్ నుంచే అసెస్‌మెంట్ జరిగిందని, ఆ అసెస్‌మెంట్ తాను చేయలేదని ఈ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని అంటున్నారు. కాగా ఈ విషయం బట్టబయలు కావడంతో ఆ పిటిఐఎన్ నెంబర్‌తో జారీచేసిన అసెస్‌మెంట్‌ను బ్లాక్ చేసినట్లు డిప్యూటీ కమిషనర్, ఏఎంసీ తెలిపారు. అయితే లాగిన్ ఓపెన్ చేసే ముందు ఓటిపి కూడా వస్తుంది. అంత పకడ్బందీగా ఉంటే పని ఎలా పూర్తి చేశారు. అధికారుల నిజస్వరూపాన్ని బటబయలు చేస్తోంది. వారి ప్రమేయం లేకుండానే అసెస్‌మెంట్ జరిగిందంటూ ఇద్దరు అధికారులు బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్ళిద్దరు చేయకపోతే మరి అసెస్‌మెంట్ ప్రక్రియను లాగిన్ ఓపెన్ చేసి ఎవరు ముగించారు, ఇంటి దింగ ఎవరు అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయమై జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి ఇంటి దింగలను పట్టుకోవాలని పలువురు కోరుతున్నారు.

అదేవిధంగా గడ్డిఅన్నారం డివిజన్లో కూడా కొన్ని భవనాలకు అసెస్‌మెంట్ చేయలేదు. ఈ వ్యవహారంలో కూడా రెవెన్యూ విభాగం అధికారులు చేతివాటాన్ని ప్రదర్శించినట్లు విశ్వసనీయ సమాచారం.

ఆరోగ్యమే అసలైన సంపద, ప్రజల సేవకే ఆధునిక వైద్యం

-రోగులతో ఎక్కువగా మాట్లాడండి
-మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

అనవసరమైన వైద్యంతో రోగులను ఇబ్బందులు పెట్టకుండా నేటి తరం వైద్యులు సేవలు అందించాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ యం.వెంకయ్య నాయుడు సూచించారు. ఎల్బీనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వెల్ నాక్స్ రిహాబిటేషన్ కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకయ్యనాయుడుమాట్లాడుతూ ప్రతి ప్రభుత్వం అవసరాలకు మించి ఉచితాలు ఇవ్వకుండా విద్యా మరియు వైద్య రంగాలను ప్రధాన బాధ్యతగా తీసుకొని పేదలకు అందించాలని సూచించారు.అలాగే యువత కాలానికి తగ్గట్టు కమ్యూనికేషన్ స్కిల్స్ ను అభ్యసించి, సమాజంలో నాయకత్వ పాత్ర పోషించే స్థాయికి ఎదగాలన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, నాణ్యమైన పునరావాస వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన వెల్ నాక్స్ సెంటర్ ను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ, ప్రజారోగ్యానికి ఇది కీలక మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కేంద్ర యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ,

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ను సన్మానిస్తున్న వెల్ నాక్స్ యాజమాన్యం

మరిన్ని సేవా కార్యక్రమాలతో సమాజానికి మేలు చేయాలని ఆయన సూచించారు.ఎల్బీ నగర్ ఎంఎల్ ఏ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వెల్ నెస్ సెంటర్ ఎల్బీనగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చికిత్స తో పాటు మానసిక ఆరోగ్యం ఇచ్చినప్పుడే రోగులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు,హాస్పిటల్ యజమాన్యం డా.స్వాతి ప్రత్తిపాటి, డా.సిద్ధార్థ్ సాయి కామినేని ఆసుపత్రి ఎండి శశిధర్ ,ఏపీ ప్రాంత సంఘాచాలక్ సుందర్ రెడ్డి ,బిజెపి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి ,స్తానిక నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

నేరాలను కట్టడి చేయడం కోసమే కార్డన్ సెర్చ్ : డిసిపి కరె కిరణ్ ప్రభాకర్

మలక్ పేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

నేరాలను కట్టడి చేయడం కోసమే కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చార్మినార్ జోన్ డిసిపి కరె కిరణ్ ప్రభాకర్ పేర్కొన్నారు. కమ్యూనిటి కాంట్రాక్ట్ కార్యక్రమంలో భాగంగా మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్, భులక్ష్మి నగర్,ఎస్టీ కాలనీ,హమాలి బస్తి లలో చార్మినార్ జోన్ డిసిపి కిరణ్ కారే ప్రభాకర్ పర్యవేక్షణలో మలక్ పేట ఎసిపి సుబ్బరామిరెడ్డి, మలక్ పేట ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్, ఎస్ఐలు, పోలీసులు కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరా తీశారు. నెంబర్ ప్లేట్లు, సరైన సర్టిఫికెట్లు లేని ఆటోలు,25 ద్విచక్ర వాహనాలను,66 బాటిళ్ల అక్రమ మద్యాన్ని సీజ్ చేయడంతో పాటు ఇద్దరు రౌడీ షీటర్ల ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి కరె కిరణ్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలను అప్రమత్తం చేయడం కోసం కార్డన్ సెర్చ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి పాత బస్తి పరిసరాలలో నివసిస్తూ దొంగత

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి కరే కిరణ్ ప్రభాకర్ చిత్రంలో ఏసీపీలు సుబ్బరామిరెడ్డి, ఠాగూర్ సుఖదేవ సింగ్, ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్ తదితరులు

నాలకు పాల్పడుతున్నారని తెలిపారు.ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో మలక్ పేట ఏసీపీ సుబ్బిరామిరెడ్డి, సంతోష్ నగర్ ఎసిపి ఠాగూర్ సుఖదేవ్ సింగ్, ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్, ఎస్ఐ లు సంజీవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులతో పాటు మొత్తం 150సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాంతకం కావు

-ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ తీగల అనితారెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్సలు తీసుకుంటే ప్రాణాంతకం కావని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్, ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ తీగల అనితారెడ్డి వెల్లడించారు. క్యాన్సర్ల పట్ల ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలనీ తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఆర్ట్ ఫౌండేషన్, బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ బడంగ్‌పేట్ సర్కిల్‌లోని మీర్‌పేట్ టికెఆర్ విద్యా సంస్థల క్యాంపస్‌లో నిర్వహించిన పది వేల మంది విద్యార్థులతో క్యాన్సర్ రిబ్బన్ కార్యక్రమానికి సంబంధించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, వృద్ధులు, యువత, కిశోర బాలికలు క్యాన్సర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. ముఖ్యంగా మహిళలు రొమ్ము క్యాన్సర్, గర్భకోశ (సర్వైకల్) క్యాన్సర్ల పట్ల

క్యాన్సర్ రిబ్బన్ కార్యక్రమానికి సంబంధించిన గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్‌తో రంగారెడ్డి జడ్పీ మాజీ ఛైర్ పర్సన్, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ తీగల అనితారెడ్డి

అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ మేరకు స్క్రీనింగ్ పరీక్షలు జరిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఆమె తెలిపారు. 10 నుండి 17 సంవత్సరాల లోపు కిశోర బాలికలు హెచ్‌పివి వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించుకోవాలని ఆమె పేర్కొన్నారు. భావి తరాల వారు సైతం అప్రమత్తంగా ఉండే విధంగా క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు విరివిగా నిర్వహించాల్సిన అవసరం ఉందని డాక్టర్ అనితారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఇందిరానగర్‌లో ఉచిత హెల్త్ క్యాంప్

చెంగిచెర్ల ఇంధ్ర నగర్ లోని ఉచిత హెల్త్ క్యాంప్ ను ప్రారంభించినా మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కొత్త సాయి తేజ గౌడ్

బోడుప్పల్ ,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ;

ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ అన్నారు. కాకతీయ హాస్పిటల్ ఆధ్వర్యంలో చెంగిచెర్ల ఇందిరానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను కొత్త లక్ష్మీ రవి గౌడ్, కొత్త సాయితేజ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగి ప్రాథమిక స్థాయిలో వైద్య పరీక్షలు, మెరుగైన వైద్యం తీసుకోవడం వలన అనేక రోగాల భారి నుండి తప్పించుకునే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా మహిళలు తమ కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సేవలు అందించి, వారి ఆరోగ్యంను విస్మరిస్తున్నారని అన్నారు. ఇలాంటి హెల్త్ క్యాంపులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హాస్పిటల్ సీఈఓ డా. టి. హరి ప్రకాష్, డాక్టర్ నావిడ్ హుసేన్ కడిలాజిస్ట్, డాక్టర్ కృష్ణ మోహన్,హాస్పిటల్ సిబ్బంది బ్రాహ్మనంద రెడ్డి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

రూ.7 కోట్లతో చిలుకానగర్‌లో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

చిలుకానగర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్‌లో రూ.7 కోట్ల 9 లక్షల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చిలుకానగర్ ప్రధాన రహదారికి మహర్దశ పట్టనుందని తెలిపారు.చిలుకానగర్ చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు రూ.6 కోట్ల నిధులతో 1000 డయా పైప్ లైన్ తో నూతన ట్రంక్ లైన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చిలుకానగర్ హనుమాన్ టెంపుల్ నుండి మరల మైసమ్మ, నాగదేవత దేవాలయం పెద్ద మసీదు వరకు రూ.54 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు చేపడుతున్నామని తెలిపారు. మల్లికార్జున్‌నగర్ కాలనీలో రూ.54 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ గత ఐదేళ్ల లో రూ.115 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేశామని, అత్యధికంగా నిధులు తెచ్చామని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే, మేయర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు, కాలనీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజకీయాలు కాదు ప్రజా శ్రేయస్సు నా లక్ష్యం

-కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

రైతు బజార్‌లో బోర్ వెల్ వద్ద కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : నాచారం రైతు బజార్‌లోని బోర్ వెల్ ఇటివల పనిచేయడంలేదు. దీంతో నీళ్లు లేక మార్కెట్ వాసులు కూరగాయల వ్యాపారస్తులు అలాగే బస్తీ దవఖాన కు వచ్చే వారు, డాక్టర్లు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. హైదరాబాద్ మొత్తంలో ఎక్కడ కూడా బోర్వెల్ రిపేర్లు చేయడం కానీ మెయింటైన్ చేయడం కానీ జిహెచ్ఎంసి చేయడం లేదు. అందువల్ల కార్పొరేటర్ సొంత ఖర్చులతో చేయిస్తానని హామీ ఇచ్చి చేయించడం జరిగింది. ఇదే విషయమై మార్కెట్లోని వ్యాపారస్తులు అందరూ ఈరోజు కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, కిట్టు, మూర్తి, దయానంద్, కిషోర్, రమేష్, వేణు, తరుణ్, నిర్మల, రాము, రాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్ డివిజన్‌లో పెండింగ్ పనులను పూర్తి చేయాలి

జోనల్ కమిషనర్‌కు రాఘవేందర్‌రెడ్డి వినతి



శంషాబాద్ జోనల్ కమిషనర్‌ను కలిసిన బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్‌లోని బడంగ్‌పేట్ సర్కిల్ కిందకు వచ్చే నాదర్‌గుల్ -57 డివిజన్ ప్రాంతాల్లో పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డివిజన్ కాంగ్రెస్ నాయకుడు, ఎఐసిసి విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి జోనల్ కమిషనర్ చంద్రకళను కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పలు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి జడ్సీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అల్మాస్‌గూడ, నాదర్‌గుల్, గుర్రంగూడ పరిధుల్లోని ప్రాంతాల్లో పెండింగ్ డ్రైనేజీ నిర్మాణాలు సిసి రోడ్ల నిర్మాణాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు స్పందించిన జడ్సి సర్కిల్ అధికారులతో మాట్లాడి పనులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా పెండింగ్ పనులకు సంబంధించి కొత్తగా టెండర్లు వేసి పనులు ప్రారంభిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వినాయకహిల్స్ కాలనీ సభ్యుడు జగాల్‌రెడ్డి, శేషాద్రినగర్ కాలనీ అధ్యక్షుడు కాస సోమయ్య, బృందావన్ కాలనీ అధ్యక్షుడు పృథ్వీరాథోడ్, ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, కార్యదర్శి సందీప్, సుకుమార్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా భాష్యం స్కూల్ వార్షికోత్సవం

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ఆర్కెపురం భాష్యం స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం విద్యార్థుల కోలాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ శ్రీరామ్ వెంకటేష్ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి సెల్ఫోన్లో ఆటంకంగా మారాయని, విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలన్నారు. పాఠశాల సీఈవో చైతన్య, జడ్ఈఓ అంకమ్మరావు మాట్లాడుతూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యపై కూడా భాష్యం ప్రత్యేక దృష్టిని సారిస్తుందన్నారు. వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని కూడా పెంపొందిస్